జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 14 | నవంబర్ | 2026 ◆ పేజీలు : 8

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా

- రక్షణ కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ఈనెల 19 నుంచి నమోదు ప్రక్రియ ప్రారంభం
- ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి సంజయ్ జాజు



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబరు 13, (ప్రజాజ్యోతి) ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలి పారు. ఈ పథకం అమలులో అధికా రులు పూర్తి బాధ్యతతో, సమన్వ యంతో

మిగతా 2 లో...

- అర్ధరాత్రి గుట్టుచ ప్పుడుగా ఆంధ్రా పాల ప్యాకెట్ల విక్రయాలు..!
- కాలం చెల్లిన పాలతో టీ.. గుండె జబ్బులకు ఆహ్వానం..!
- ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి...
- కల్తీ చేస్తే సహించం.. త్వరలో ప్రతి షాపులో తనిఖీలు అని వివరణ...



మణుగూరులో ఆగని.. కల్తీ పాల దందా..!

2 లో..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు , ప్రజాజ్యోతి

ప్యాకెట్ పాల వల్ల తాగే టీ-గ్లాసులో పౌడర్లతో కూడిన విషం కలుస్తుందని మణుగూరు ప్రజలకు తెలుసా..? పిల్లలకు ఇచ్చే పాల ప్యాకెట్ వెనుక పెద్ద దందా నడుస్తుందని ఎవరైనా ఊహించారా..? పట్టణంలో ప్రతిరోజూ అర్ధరాత్రి దాటాక చీకట్లో కొన్ని వాహనాలు మెల్లగా తిరుగుతున్నాయి. ఆ వాహనాలలో వచ్చేది ఆంధ్రా నుంచి వచ్చిన కాలం చెల్లిన పాల ప్యాకెట్లని తెలుస్తుంది. పగటిపూట ఎవరికీ కనిపించని ఈ ప్యాకెట్లు, తెల్లారేసరికి పలు షాపుల్లోకి చేరిపోతున్నాయి. ఆ పాలతోనే టీలు, కాఫీలు తయారై ప్రజల గొంతులోకి వెళ్తున్నాయి. దీని వల్ల గుండె జబ్బులు, అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయినా ఈ దందా ఆగడం లేదు. ప్రజాజ్యోతి కథనంతో ఈ వ్యవహారం జిల్లా అధికారి దృష్టికి వెళ్లడం గమనార్హం.

రబీ సీజన్ ప్రణాళిక, విద్య, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



రైతులకు ప్రత్యా మ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

కొత్తగూడెం కలెక్టరేట్ ,నవంబర్ 13,(ప్రజాజ్యోతి) రాబోయే రబీ సీజన్ ప్రణాళిక, ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల, భూసే కరణ పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దీత లక్ష్యాల మేరకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి సంజయ్ జాజు అన్నారు.శుక్ర వారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధి కారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, వ్యవసాయ శాఖల అధికారులు, సంబంధిత అధి కారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించి పలు అంశాలపై సమీక్షిం చారు.ఈ సందర్భంగా ప్రధాన కార్య దర్శి మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్ కు సంబంధించి ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు అవసరమైన సాగునీటి సదుపాయాలు కల్పించేం దుకు సూక్ష్మ సేద్యం, ఉద్యానవన శాఖల సమన్వయంతో చర్యలు తీసుకో వాలన్నారు. రైతు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించాలని, కూరగాయల

మిగతా 2 లో...

దేవాలయాల్లో దొంగల బీభత్సం!

- సాయిబాబా, ఓం శక్తి ఆలయాల్లో భారీ చోరీ
- 21 తులాల బంగారం.. 22 కేజీల వెండి అపహరణ
- రంగంలోకి దిగిన సీఐ ఎల్లయ్య.. సిబ్బందితో విచారణ ప్రారంభం



అశ్వాపురం, నవంబర్ 13: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో దేవాలయాలే లక్ష్యంగా దొంగలు భారీ చోరీకి పాల్పడ్డారు. ఒకే రాత్రి రెండు దేవాలయాల్లో చొరబడిన దొంగలు విలువైన బంగారం, వెండి ఆభరణాలను అపహరించుకుపో వడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.మండల కేంద్రంలోని సాయి బాబా దేవాలయంలో సుమారు 6 కేజీల వెండి, ఆది పరాశక్తి ఓం శక్తి దేవాలయం (సిద్ధిపీఠం)లో 21 తులాల బంగారం, 16 కేజీల వెండిని దొంగలు అపహరించినట్లు ఆలయా నికి సంబంధించిన సురేష్ తెలిపారు. ఈ నెల 12వ తేదీ రాత్రి ఈ ఘటన చోటుచేసుకున్నట్లు వెల్లడించారు. రెండు దేవాలయాల్లో

మిగతా 2 లో...

మావో ప్రభావం నుంచి అభివృద్ధి వైపు భద్రాద్రి..!

- నక్సల్ ముక్త్ భారత్ పై కొత్తగూడెంలో మీడియా సదస్సు...
- 12 ఏళ్లలో 829 అరె స్టులు.. 918 మంది లొంగుబాటు...
- హింస వీడిన వారికి పునరావాసం.. అభివృ ద్ధికే ప్రాధాన్యత...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతి నిధి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) : మావోయిస్టు ప్రభావం నుంచి అభి వృద్ధి వైపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వేగంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం ఎస్పీ సింధు శర్మ అన్నారు. "నక్సల్ ముక్త్ భారత్" లక్ష్యంతో జిల్లా పోలీసు యంత్రాంగం, పత్రికా సమాచార కార్యాలయం సంయుక్తంగా శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మీడియా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం ఎస్పీ సింధు శర్మ, పీఐబీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొని మాట్లాడారు.జిల్లాలో గతంలో మావోయిస్టులు పోలీస్ స్టేష న్లపై దాడులు, రహదారులు, వంతెన లపై ల్యాండ్ మైన్స్, పేలుళ్లతో

మిగతా 8 లో...

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా



(మొదటి పేజీ తరువాయి...)

పనిచేసి ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శుక్రవారం రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించే వినూత్న కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా తెలంగాణలో నివసిస్తున్నప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి దురదృష్టవశాత్తూ ఏదైనా జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించాలనే మానవీయ ఆలోచనతో ఈ పథకాన్ని రూపొందించినట్లు వివరించారు.మాజీప్రధాని ఇందిరా గాంధీ జన్మదినమైన నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదే రోజు అన్ని జిల్లాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. నవంబర్ 14 నుంచి పథకంపై ప్రచార కార్యక్రమాలు ప్రారంభించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ పథకం కింద ప్రతి కుటుంబం నుంచి 18 నుంచి 59 సంవత్సరాల మధ్యవయస్సు కలిగిన ఒకరిని బీమా పొందే వ్యక్తిగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యులు తమ ఇష్టానుసారం ఒకరిని లేదా పలువురిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చని, మొత్తం బీమా మొత్తాన్ని ఒకే నామినీకి కేటాయించవచ్చని లేదా పలువురు నామినీలకు నిర్దేశిత శాతాల ప్రకారం పంపిణీ చేసుకునే వెసులుబాటు ఉంటుందని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీపెక్ సర్వే ద్వారా సేకరించిన కుటుంబ వివరాలతో పాటు పౌరసరఫరాల శాఖ వద్ద ఉన్న రేషన్ కార్డుల సమాచారాన్ని వినియోగించి నమోదు ప్రక్రియ చేపడతామని తెలిపారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలు కూడా ఈ పథకానికి అర్హులేనని, అటువంటి కుటుంబాల వివరాలను ప్రత్యేక భౌతిక దరఖాస్తుల ద్వారా సేకరించాలని అధికారులకు సూచించారు.నవంబర్ 19 నుంచి గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి కుటుంబాల వివరాలు నమోదు చేయాలని, బీమా పొందే వ్యక్తి దరఖాస్తుపై తప్పనిసరిగా సంతకం చేయాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తులో నమోదు చేసిన వివరాలు, నామినీల పేర్లు, వారికి కేటాయించిన వాటాలను సంతకం తీసుకునే ముందు సంబంధిత వ్యక్తికి పూర్తిగా చదివి వినిపించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ తాము ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నామో, ఎవరిని నామినీలుగా ఎంపిక చేసుకుంటున్నారో స్పష్టంగా తెలిసేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ నవంబర్ 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఇందుకు సంబంధించిన దరఖాస్తు విధానాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలను సక్రమంగా సేకరించడంతో పాటు, బీమా పొందే ప్రధాన లబ్ధిదారుని వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఆధార్, బ్యాంకు ఖాతా తదితర అవసరమైన వివరాలను ఇప్పటికే అందుబాటులో ఉన్న ప్రభుత్వ డేటాబేస్‌ల ద్వారా సేకరించి నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని తెలిపారు.నవంబర్ 19 నుంచి తదుపరి 15 నుంచి 20 రోజుల పాటు క్యాంపు విధానంలో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని విజయవంతం చేయడానికి అధికారులు పూర్తి సన్నద్ధతతో, సమర్థవంతంగా పనిచేయాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖ, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన సంఖ్యలో నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో, పట్టణ వార్డు, మున్సిపల్ డివిజన్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా శిబిరాలు నిర్వహించాలన్నారు. నవంబర్ 17, 18 తేదీల్లో అన్ని గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, శిబిరాలు జరిగే ప్రదేశం, సమయం గురించి ముందుగానే ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఇంటికీ పథకం సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పథకం అమలును అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందించేలా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరం నుంచి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి , సీపీఓ జె. సునీత తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మణుగూరులో ఆగని కల్తీ పాల దందా..!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు, నవంబర్ 13, ప్రజాజ్యోతి



పట్టణంలో కల్తీ పాల విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గడువు ముగిసిన పాల ప్యాకెట్లను కొన్ని దుకాణాల్లో విక్రయిస్తున్నట్లు స్థానికుల చర్చ సంచలనంగా మారింది. ఆంధ్ర ప్రాంతం నుంచి తరలివస్తున్న పాల ప్యాకెట్లను నిశీధి వేళల్లో సరఫరా చేస్తున్నట్లు వాపోతున్నారు. ఈ పాల వినియోగంతో ప్రజారోగ్యానికి తీవ్ర విఘాతం కలుగుతుందని చర్చలు చేయడం గమనార్హం. పాలలో వివిధ పొడులను మేళవించి విక్రయిస్తున్నారని వాపోతున్నారు. కొన్ని టీ షాపులల్లో వ్యాపారస్థులు మరిగిన టీని మరిగించి మరిగించి పోస్తున్నారని స్థానికులు అంటున్నారు.

అర్ధరాత్రి చీకట్లో ఆంధ్రా పాల ప్యాకెట్ల దందా..!

పట్టణంలో నిశీధి వేళల్లో కొన్ని వాహనాలు నిశ్శబ్దంగా తిరుగుతున్నాయి. ఆంధ్ర ప్రాంతం నుంచి తరలివచ్చిన పాల ప్యాకెట్లను రాత్రి వేళల్లో దుకాణాలకు చేరుస్తున్నారనే ఆరోపణలు బలపడుతున్నాయి. పగటి పూట ఎవరి కంటా పడకుండా ఈ తతంగం సాగుతోంది. తెల్లవారేసరికి ఆ ప్యాకెట్లు అల్మారాల్లోకి చేరిపోవడం గమనార్హం. గడువు ముగిసిన సరుకును ఇలా మభ్యపెట్టి అంటగడుతున్నారని పాల వ్యాపారులపై విమర్శలు వస్తున్నాయి. ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారో తేల్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రాత్రి వేళల్లో సాగే ఈ రవాణాపై నిఘా పెంచాలని వారు కోరుతున్నారు. అధికారులు ఈ సమయంలోనే ఆకస్మిక తనిఖీలు చేపడితే వాస్తవం బయటపడుతుందని అంటున్నారు. ఇక ఈ చీకటి వ్యాపారానికి చరమగీతం పాడాలని ప్రజలు కోరుతున్నారు.

కల్తీ టీతో గుండెకు ముప్పు.. ప్రజారోగ్యం పణంగా..!

ఉదయం తాగే టీ గ్లాసే ఇప్పుడు పట్టణ వాసులను భయపెడుతోంది. పాలలో అనేకరకాల పొడులను మేళవించి విక్రయిస్తున్నారనే అనుమానం వ్యక్తమవుతోంది. అటువంటి పానీయాల వల్ల గుండె జబ్బులు, జీర్ణ సమస్యలు పెరుగుతున్నాయని వైద్య వర్గాలు హెచ్చరిస్తున్నాయి. చిన్నారులు, వృద్ధులు ఈ ప్రభావానికి తొందరగా గురవుతున్నారని చెబుతున్నారు. రోజూ తాగే టీయే అనారోగ్యానికి కారణమవుతుంటే ఏం చేయాలని కొన్ని కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. డబ్బు కోసం కొందరు వ్యాపారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్యాకెట్ పై ఉన్న తేదీని చూసి కొనాలని వైద్యులు సూచిస్తున్నారు.

కల్తీకి పాల్పడితే ఉపేక్ష లేదు.. ప్రతి దుకాణంలో సోదాలు..!

ప్రజాజ్యోతి కథనం వెలువడిన వెంటనే జిల్లా ఆహార భద్రతా అధికారి స్పందించారు. పత్రిక ప్రతినిధికి వివరణ ఇచ్చారు. కల్తీ వ్యవహారంలో ఎవరినీ వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. గడువు తీరిన పాల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పొడులు కలిపి అమ్మినట్లు రుజువైతే చర్యలు మరింత తీవ్రంగా ఉంటాయని తెలిపారు. త్వరలో పట్టణంలోని ప్రతి దుకాణాన్ని తనిఖీ చేస్తామని ప్రకటించారు. నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపుతామని పేర్కొన్నారు. తప్పు తేలితే శాఖపరమైన చర్యలతో పాటు లైసెన్స్ రద్దు వరకు వెళ్తామని హెచ్చరించారు. అధికారి ప్రకటనతో వ్యాపార వర్గాల్లో వణుకు మొదలైందని తెలుస్తోంది. రేపటి సోదాల్లో ఎవరి బండారం బయటపడుతుందోనని పట్టణంలో కొత్త చర్చ సాగుతోంది.ఇకనైనా స్వచ్ఛమైన పాలే అందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రబీ సీజన్ ప్రణాళిక, విద్య, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి...)

సాగు విస్తీర్ణం పెరిగేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాయితీ విత్తనాల పంపిణీ, పంటల మార్పిడి, సూక్ష్మ సేద్య పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థుల సగటు హాజరు 73.74 శాతం ఉండగా, జిల్లా స్థాయిలో 72.21 శాతంగా నమోదైందని, ఉపాధ్యాయుల హాజరు రాష్ట్రస్థాయిలో 87.06 శాతం, జిల్లా స్థాయిలో 88.05 శాతంగా ఉందని వివరించారు. ఉపాధ్యాయుల హాజరుకు అనుగుణంగా విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడేందుకు డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ ఫామ్ ల వినియోగాన్ని పెంచాలని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకులాలు, ఇతర విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మౌలిక సదుపాయాలను పరిశీలించాలని, సమగ్ర శిక్షా పథకం కింద చేపట్టిన సివిల్ పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల లక్ష్యాలను సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 96 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 11,520 సీట్లకు గాను 7,107 ప్రవేశాలు నమోదై సుమారు 61.69 శాతం సీట్లు భర్తీ అయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన సీట్ల భర్తీపై దృష్టి సారించడంతో పాటు డిగ్రీ కళాశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్. విధానాన్ని అమలు చేయాలని సూచించారు.వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని, జిల్లా స్థాయి కమిటీల



ద్వారా కార్యక్రమాల అమలును పర్యవేక్షించాలని సూచించారు.జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పరిధిలో చేపడుతున్న భూసేకరణ పనుల పురోగతిని సమీక్షించారు. భూసేకరణలో అవార్డుల జారీ, పరిహారం పంపిణీ, భూముల స్వాధీనం మధ్య ఉన్న వ్యత్యాసాలను తగ్గించాలని సూచించారు. అవార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు అర్హులైన భూయజమానులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని, భూసేకరణ ప్రక్రియను నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో జిల్లాలో అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.రబీ సాగుకు సంబంధించి తక్కువ నీటి అవసరం ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించడంతో పాటు రాయితీ విత్తనాల పంపిణీ, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలను సంబంధిత అధికారుల సమన్వయంతో పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు కూడా ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, సి.పి.ఓ. జె.సునీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో దొంగల బీభత్సం!

(మొదటి పేజీ తరువాయి...)

కలిపి సుమారు 22 కేజీల వెండి, 21 తులాల బంగారం చోరీకి గురైనట్లు సమాచారం.సీసీ కెమెరాలను పరిశీలించగా ఇద్దరు వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు గుర్తించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

రంగంలోకి దిగిన పోలీసులు.. విచారణ ప్రారంభం

దేవాలయాల్లో భారీ చోరీ ఘటనపై అశ్వాపురం మండల సీఐ ఎల్లయ్య తన సిబ్బందితో కలిసి విచారణ ప్రారంభించారు. చోరీ జరిగిన ప్రాంతాలను పరిశీలిస్తూ సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దొంగల ఆచూకీ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

దేవాలయాలకే రక్షణ కరువైందా?

ప్రజల భక్తి విశ్వాసాలకు ప్రతీకలైన దేవాలయాల్లోనే భారీ చోరీ జరగడంతో భక్తులు



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకే రాత్రి రెండు ఆలయాల్లో చోరీ జరగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నిందితులను త్వరితగతిన పట్టుకుని, అపహరణకు గురైన బంగారం, వెండిని స్వాధీనం చేసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- పాలకమండలి సమావేశంలో పలు సమస్యలను ప్రస్తావించిన
- 4వ వార్డు సభ్యుడు బండారు శరత్ బాబు



భద్రాచలం, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్నసమస్యలను తక్షణమే పరిష్కరించాలని 4వ వార్డు సభ్యుడు బండారు శరత్ బాబు కోరారు. శుక్రవారం సర్పంచ్ పూనెం కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన గ్రామపంచాయతీ పాలక మండలి సమావేశంలో పాల్గొన్న ఆయన పట్టణంలోని పలు ప్రజా సమస్యలను సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు.ఇటీవల విధి నిర్వహణలో గాయపడిన మహిళా పారిశుద్ధ్య కార్మికురాలికి వెంటనే నష్టపరిహారం అందించాలని, పారిశుద్ధ్య కార్మికులందరికీ ప్రమాద బీమా, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికులకు లేబర్ కార్డులు మంజూరు చేయడంతోపాటు విధి నిర్వహణకు అవసరమైన దుస్తులు, బూట్లు, మాస్కులు అందించాలని సూచించారు. పారిశుద్ధ్య పనులకు అవసరమైన సామగ్రిని వెంటనే కొనుగోలు చేయాలని, పట్టణంలోని అన్ని వార్డుల్లో మురుగుకాలువలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని, పనుల సౌలభ్యం కోసం కొత్త జేసీబీ యంత్రాన్ని కొనుగోలు చేయాలని ప్రతిపాదించారు.అలాగే అద్దె ఇళ్లలో నివసిస్తూ మరణించిన వారి మృతదేహాలను కొన్ని సందర్భాల్లో ఇంటి యజమానులు ఇళ్లలోకి అనుమతించని పరిస్థితులు ఎదురవుతున్నాయని, ఇలాంటి ఇబ్బందులను నివారించేందుకు మృతదేహాలను తాత్కాలికంగా ఉంచేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక గదులను నిర్మించాలని కోరారు.పట్టణ ప్రజలు, పారిశుద్ధ్యకార్మికులు ఎదుర్కొంటున్నసమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా పాలకమండలి చర్యలు తీసుకోవాలని బండారు శరత్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ ఈవో చెరుకుమిల్లి శ్రీనివాసరావుతో పాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసి.. పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

- ఈ నెల 17న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సామూహిక దీక్ష
- యూఎస్పీసి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల సంపూర్ణ మద్దతూ



ఆళ్ళపల్లి నవంబర్ 13(ప్రజాజ్యోతి)ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధానాన్ని తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసి) నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 17వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరగనున్న సీపీఎస్ ఉద్యోగుల సామూహిక దీక్షకు (యూఎస్పీసి) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు ఆళ్లపల్లి మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు 17వ తేదీన దీక్షలో పాల్గొనేందుకు ముందస్తుగా సామూహిక సాధారణ సెలవు మంజూరు చేయాలని కోరుతూ మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఏహెచ్ఎస్ మర్కోడు ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, జెడ్పీహెచ్ఎస్ మర్కోడు కాంప్లెక్స్ హెచ్ఎం బి.బాబులాల్, ఏజీహెచ్ఎస్ అనంతోగు ప్రధానోపాధ్యాయురాలు చీమల భద్రమ్మలను కలిసి వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్ మాట్లాడుతూ.. ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సీపీఎస్ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ నెల 17న మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే సామూహిక దీక్షను మండలంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంల టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బానోత్ బోజ్య, కొమరం వసంతరావు టీఎస్‌యూటీఎఫ్ మండల నాయకులు బి. రమేష్, బన్సీలాల్, సురేష్ పీఆర్టీయూ మండల బాధ్యులు బాలాజీ, వీరన్న టీఎస్‌టీటీఎఫ్ మండల నాయకుడు ఇస్లావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.వీరితో పాటు ఉపాధ్యాయులు బద్రు, కుమార్ రాజా, నాగేశ్వరావు, మోహన్, రవికుమార్, రవీందర్, వెంకన్న, లక్ష్మయ్య, బాలకృష్ణ, లక్ష్మణ్, బావ్ సింగ్, హరినాథ్, సురేష్, కొమరం లాలయ్య, రామయ్య, రామకృష్ణ, వీరన్న (తెలుగు), పర్షిక వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



డబల్ బెడ్ రూమ్ అవకతవకలపై అధికారులు మౌనం విడాలి

- స్పందించకపోతే ఉద్యమం తప్పదు..!
- ఇందిరమ్మ ఇల్లు బిల్లు చెల్లింపుల్లో అధికార పార్టీ నాయకులు దళారీ వ్యవస్థ..!
- తెలంగాణ రక్షణ సేవ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కనగాల చైతన్య



భద్రాచలం, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)పట్టణంలోని మనుబోతుల చెరువు సమీపంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేవ రాష్ట్రజనరల్ సెక్రటరీ కనగాల చైతన్య ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. సొంత ఇల్లు లేని పేద కుటుంబాలకు గృహవసతి కల్పించే అంశంపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కోరారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అర్హులైన పేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హతల ఆధారంగా లబ్ధిదారులను గుర్తించి ఇళ్లు అందించాలని తెలిపారు .

డబల్ బెడ్‌రూమ్ అవకతవకలపై అధికారుల స్పందించకపోతే ఉద్యమం తప్పదు

అదేవిధంగా ఇటీవల కాలంలో అనేక పత్రికలలో డబుల్ బెడ్ రూమ్ ల అవకతవకలపై అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తునట్టుగా వ్యవహరించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. అర్హులకు కాకుండా అనర్హులకు కేటాయించడంతో వారు ఇష్టానుసారంగా రూ.3.5 లక్షల నుండి రూ.5 లక్షల వరకు విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. గత 6 నెలలో 5 డబుల్ బెడ్ రూమ్ లు అమ్మకాలు జరిగినట్లు ఆరోపణలు ఉండగా ఇటీవల కాలంలో మరొక 2 డబుల్ బెడ్రూంలో విక్రయాలు జరిగినట్లు వార్తలు వినపడుతున్నాయి. అంతేకాకుండా కొందరు ఏళ్ల తరబడిగా డబుల్ బెడ్ రూములు అద్దెలకు ఇస్తున్నట్లు ఒకో డబుల్ బెడ్ రూమ్ రూ.3 వేల రూపాయల వరకు అద్దె వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇంత జరుగుతున్న స్థానిక రెవెన్యూ అధికారులు ఎందుకు విచారణ చేసి చర్యలు తీసుకోవట్లేదు..! ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ఉద్యమం తప్పదు.

పేదోడి ఇంటికల ఇందిరమ్మ ఇల్లు బిల్లు చెల్లింపుల్లో అధికార పార్టీ నాయకులు దళారీ వ్యవస్థ

ఇందిరమ్మ గృహాల బిల్లు ల చెల్లింపులు లోను దళారీ వ్యవస్థ నడుస్తుంది అని పెండింగ్ బిల్ చెల్లింపుకు కమిషన్ తీసుకుంటున్న అధికార పక్ష నాయకులు అని ఈ ఆగడాలను అరికట్టాలి అని పేదవాడి శ్రమను దోచుకుంటున్నారు అని ఈ విషయం అధికారులు గుర్తించాలి అని అధికారులను కసగాల చైతన్య డిమాండ్ చేశారు.మనుబోతుల చెరువు ప్రాంతంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు అంశాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి, అర్హులైన కుటుంబాలకు న్యాయం చేయాలని ఆందోళనకారులు కోరారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు

- పుట్టలో పాలు పోసి, పూజలు చేసిన భక్తులు



భద్రాచలం, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలం పట్టణంలో భక్తులు భక్తిశ్రద్ధలతో నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని అటవీశాఖ కార్యాలయ ఆవరణలో ఉన్న పుట్టల వద్ద మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని పూజలు చేశారు.పుట్టల వద్ద నువ్వులు, బెల్లంతో తయారు చేసిన చిమ్మిడి, కోడిగుడ్లు, అరటి పండ్లు సమర్పించడంతోపాటు ఆవుపాలను పోసి నాగదేవతను ఆరాధించారు. తమ కుటుంబాలను ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చల్లగా చూడాలని ప్రార్థించారు. తెలిసో తెలియకో పాములకు హాని కలిగించి ఉంటే తమను క్షమించి, నాగదేవత శాంతించి కుటుంబసభ్యులందరినీ కాపాడాలని వేడుకున్నారు. నాగుల చవితి సందర్భంగా పుట్టల వద్ద భక్తుల సందడి నెలకొంది.

కిడ్నీ బాధితురాలికి అండగా శ్రీ నృసింహ సేవా వాహిని

- వైద్య చికిత్స కోసం రూ.15 వేల ఆర్థిక సాయం అందజేత



భద్రాచలం, నవంబర్ 3 (ప్రజా జ్యోతి): కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భద్రాచలానికి చెందిన అర్జునపూడి నవతకు శ్రీ నృసింహ సేవా వాహిని అండగా నిలిచింది. ఆమె వైద్య చికిత్స నిమిత్తం రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకుంది.శ్రీ గోవింద కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమ వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో శ్రీ నృసింహ సేవా వాహిని ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా బీజేపీ యువ నాయకుడు కుంజా సంతోష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక సేవలు అందించడంతోపాటు సామాజిక మాధ్యమాల ద్వారా ధర్మ సందేహాలకు సమాధానాలు అందిస్తున్న కృష్ణ చైతన్య స్వామి సేవలు అభినందనీయమన్నారు.మానవసేవే మాధవసేవ అనే ధర్మాన్ని ఆచరణలో చూపుతూ అనారోగ్యంతో బాధపడుతున్నమహిళకు ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే భద్రాచలం పట్టణ అధ్యక్షుడు విజ్జగిరి రాజా కిరణ్, హరిబాబు, సాయి కౌశిక్, రాజేష్, శేఖర్, డిపో యూత్ సభ్యులు పందా అమృతరావు (అంబు), తాళ్ల నాగరాజు, శీలం నాగరాజు, సవలం వంశీ, తాళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచలో నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

- ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ నిలిపివేత
- వినియోగదారులు సహకరించాలని ఏఈ విజ్ఞప్తి

పాల్వంచ, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 14వ తేదీ ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 33 కేవీ విద్యుత్ లైన్‌లో మరమ్మతు పనులు చేపట్టనున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు.ఈ మరమ్మతుల కారణంగా శ్రీనివాసనగర్ కాలనీ, పేట చెరువు, కుంటి నాగుల గూడెం, గుడిపాడు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని పాల్వంచ టౌన్-1 అసిస్టెంట్ ఇంజనీర్ విజ్ఞప్తి చేశారు.

ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి

► భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ



భద్రాచలం, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ప్రతి విద్యార్థి బాల్యం నుంచే ఓటు విలువ, దాని ఆవశ్యకత గురించి అవగాహన పెంపొందించుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠసూచించారు. 18 ఏళ్లు నిండిన వెంటనే ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు.శుక్రవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల అక్షరాస్యత క్లబ్ ఆధ్వర్యంలో 119 భద్రాచలం నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతపై వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యానికి అది ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ సుధీర్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ గోపాలకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ వినయశీల శ్రీరామ్, భద్రాచలం ఎంఈఓ పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భద్రాచలంలో భగవాన్ బిర్సా ముండా, సోయం గంగులు విగ్రహాల ఏర్పాటు

► స్థల పరిశీలనలో ఎమ్మెల్యే వెంకటరావు, ఆదివాసి జేఏసీ నాయకులు



భద్రాచలం, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): ఆదివాసీ యోధులు భగవాన్ బిర్సా ముండా, సోయం గంగులు విగ్రహాలను భద్రాచలంలో ఏర్పాటు చేయాలని ఆదివాసీ జేఏసీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావును కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యేతో సమావేశమై విగ్రహాల ఏర్పాటు, అనువైన స్థలాల ఎంపిక తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి సాయంత్రం 4 గంటలకు స్థానిక అధికారులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించాలని నిర్ణయించారు. ఆదివాసీ సమాజానికి విశేష సేవలందించిన మహనీయుల చరిత్ర, త్యాగాలు భావితరాలకు తెలియ జేసేలా వారి విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని జేఏసీ నాయకులు వివరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ జేఏసీ నాయకులు కుంజా ధర్మా రావు, పూనెం వీరభద్రం, గుండు శరత్, తెల్లం రమణయ్య, కుంజా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

► ఐదుగురు అరెస్టు! 6:300 నగదు స్వాధీనం

కొత్తగూడెం కలెక్టరేట్ ,నవంబర్ 13 ,(ప్రజా జ్యోతి)

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్న సంఘటన పాల్వంచలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని మంచిగట్టి నగర్ ప్రాంతంలోని శివారున కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం అందుకున్న పాల్వంచ టౌన్ పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 6300 నగదు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను ఐదుగురిని టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ నాగరాజు తెలిపారు.

ఆధార్ సేవలను ప్రజలకు సకాలంలో అందించాలి

- పెండింగ్ ఆధార్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలి
- అదనపు కలెక్టర్ వేణు గోపాల్



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 13, (ప్రజా జ్యోతి)

జిల్లాలో ఆధార్ సేవలను ప్రజలకు మరింత సకాలంలో అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణుగోపాల్ ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ అధ్యక్ష తన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఆధార్ సేవల అమలు, ఆధార్ కేంద్రాల పనితీరు, పెండింగ్‌లో ఉన్న తప్పనిసరి బయోమెట్రిక్ నవీకరణ , ఆధార్ సంబంధిత సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. ముఖ్యంగా పీవీటీజీ (ప్రత్యేకించి బలహీన గిరిజన తెగల) సమూహాలకు ఆధార్ సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆధార్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బయోమెట్రిక్ నవీకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఆధార్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న ఆధార్ సంబంధిత సమస్యలను గుర్తించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఆధార్ కేంద్రాల పనితీరును మెరుగుపరచడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని, ఇందుకోసం అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు,ప్రజలందరూ ఆధార్‌లో తప్పనిసరిగా చేయించాల్సిన బయోమెట్రిక్ నవీకరణ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు తమ ఆధార్ బయోమెట్రిక్ వివరాలను తప్పనిసరిగా నవీకరించుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ వివరాలను పరిశీలించి, ఎం బి ఓ పెండింగ్‌లో ఉన్నట్లయితే వెంటనే సమీపంలోని ఆధార్ కేంద్రాన్ని సంప్రదించి నవీకరణ చేయించాలని కోరారు. విద్యార్థులకు విద్యా సంబంధిత సేవలు, ప్రభుత్వ పథకాలు, ఇతర సంక్షేమ ప్రయోజనాలు పొందడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి శంఖు ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, జిల్లా మహిళా , శిశు సంక్షేమ అధికారి, ఉపాధి కార్యాలయ ప్రతినిధి, యు ఐ డి ఏ ఐ ప్రతినిధి శ్రవణ్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వర రావు, జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి, ఆధార్ సేవా కేంద్రం మేనేజర్ కిరణ్, పాఠశాల ఆధార్ సేవల జిల్లా మేనేజర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల కోసం అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

♦ ఇల్లందు నియోజకవర్గంలో 3971 నూతన పెన్షన్లు మంజూరు



ఇల్లందు, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం ఇల్లందు ఎంపీడీఓ కార్యాలయంలో నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి కష్టం తెలిసిన ప్రభుత్వం కాబట్టే చేయూత పెన్షన్ల ద్వారా ఆసరా కల్పిస్తుందన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో మొత్తం 3971 నూతన పెన్షన్లు మంజూరయ్యాయని, ఇల్లందు మండలంలో 846, ఇల్లందు పట్టణంలో 349 పెన్షన్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన మండలాల్లో కూడా విడతల వారీగా పెన్షన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు తదితర బడుగు బలహీన వర్గాలకు పెన్షన్ ఎంతో ఆసరాగా ఉంటుందని స్పష్టం చేశారు. వయసు మళ్లిన తర్వాత ఎవరి మీద ఆధారపడకుండా గౌరవంగా జీవించడానికి ఈ పెన్షన్ డబ్బులు ఉపయోగపడతాయన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి తెచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అర్హత ఉండి ఇంకా ఎవరికైనా పెన్షన్ రాకపోతే దరఖాస్తు చేసుకోవాలని, వారికి కూడా పెన్షన్ వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. పెన్షన్ తో పాటు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రుణమాఫీ, మహాలక్ష్మి పథకం వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, స్పెషల్ ఆఫీసర్ రవి, మున్సిపల్ కమిషనర్ ఎస్ సందీప్, ఎంపీడీఓ ధన్ సింగ్, మండల అధికారులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



చేయూత పింఛన్లతో నిరుపేదలకు ఆర్థిక భరోసా

- పేదల కళ్లలో ఆనందం నింపుతున్న చేయూత పథకం
- మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి ఉన్నాం
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




కొత్తగూడెం కలెక్టరేట్ / పాల్వంచ నవంబర్ 13,(ప్రజా జ్యోతి) ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుపేద కుటుంబాలకు చేయూత పింఛన్లు కొండంత భరోసానిస్తాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు, శుక్రవారం పాల్వంచ పట్టణంలోని పెద్దమ్మగుడి కనకదుర్గమ్మ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు నూతన పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణానికి సంబంధించి 919 మందికి, పాల్వంచ మండలానికి సంబంధించి 468 మంది లబ్ధిదారులకు ఆయన పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల జీవన భద్రతకు ఈ నెలవారీ ఆర్థిక సాయం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. రాజకీయ జోక్యం లేకుండా పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సమాజంలోని చివరి వ్యక్తికి సైతం ప్రభుత్వ ఫలాలు అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. పాల్వంచ మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల సమగ్రాభివృద్ధికి తాను ప్రత్యేక చొరవ తీసుకుంటున్నానని చెప్పారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. పేద ప్రజల కళ్లలో ఆనందం చూడటమే తన ప్రధాన ధ్యేయమని, నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి లాల్ సింగ్, పసుపులేటి వీరబాబు, లలీసింగ్, ముత్యాల విశ్వనాధం, కొత్వాల శ్రీనివాస్, తహసీల్దార్ దార ప్రసాద్, సర్పంచులు, కార్పొరేటర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



పాఠాలా కన్నా .. పాలసీలే ముఖ్యం..!

- ఉపాధ్యాయ వృత్తిలో ఉంటే డబ్బులు సరిపోవట్లే
- అందుకే ప్రవేట్ పాల సీలు చేస్తున్నాం
- పేపర్ లో రాస్తే మాకే మైనా భయమా..?
- మమ్మల్ని అనేదేవరు ... చర్యలు తీసుకునేదే వరు
- డబ్బులు ఎవరికీ ఇవ్వాలో వారికి ఇచ్చాం
- అవసరమైతే డబ్బులతో జిల్లా అధికారిని కూడా ముస్తాం
- కొందరు ఉపాధ్యా యుల వ్యవహారం భద్రాద్రి - ఖమ్మంలో సంచలనం



– సన్నివేశం: ప్రభుత్వ పాఠశాల, పాఠాలు వక్కున... పాలసీలే ప్రాధాన్యం –

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి. నవంబర్ 13, ప్రజాజ్యోతి

పాఠాల కన్నా పాలసీలే ముఖ్యమం టున్న కొందరు ఉపాధ్యాయుల తీరు భద్రాద్రి – ఖమ్మం లో సంచలనం రేపు తోంది. జీతం సరిపోవట్లేదని ప్రైవేట్ పాలసీలు చేస్తున్నామని వారే చెబుతు న్నారని తల్లిదండ్రుల ఆరోపణలు చేస్తు న్నారు. బడులకు వచ్చి సంతకం చేసి వెళ్లిపోయి బీమా, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారు. పేపర్ లో రాస్తే మాకేం భయం, మమ్మల్ని అనేదె వరు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. డబ్బులు ఇవ్వాల్సిన వారికి ఇచ్చామని, జిల్లా అధికారిని కూడా మేనేజ్ చేస్తా మని అనడం జిల్లాలలో షేక్ అవు తోంది.దీంతో పాఠాలు గాలికిపోయి పిల్లల చదువు వెనుకబడిపోతోంది. 3 రోజులుగా వార్తలు వస్తున్నా మండల, జిల్లా అధికారులు స్పందించడం లేదు. ఫిర్యాదు చేసినా చర్య లేకపోవడంతో తల్లిదండ్రుల్లో ఆగ్రహం పెరుగు తోంది. పేద పిల్లలే ఈ నిర్లక్ష్యానికి బల వుతున్నారని తెలుస్తోంది.

తరగతి గదిని చూసి పేరెంట్స్ షాక్...

కొన్ని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లిన తల్లిదండ్రులకు షాక్ కి గురవ్వతు న్నారు. తరగతి గదిలో పిల్లలు మాత్రమే ఉన్నారని, ఉపాధ్యాయులు లేరని వాపోతున్నారు. పిల్లలను అడి గితే సార్ పొద్దున వచ్చి వెళ్లిపోయారని చెబుతున్నారు. కొందరు గురువులు స్కూల్ టైంలోనే ఊళ్లలో తిరుగుతూ పాలసీ ఫారాలు పంచుతున్నారని, ఫోన్లో కస్టమర్లతో మాట్లాడుతున్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ విషయాన్ని అడిగితే మా ఇష్టం, మా గురించి రాసుకుంటే రాసుకోండి అన్న సమాధానం వచ్చిందని తల్లిదండ్రులు వాపోతున్నారు. పైగా మా వెనక పెద్దవాళ్లు ఉన్నారని, ఎవరూ ఏమీ చేయలేరని బెదిరిస్తున్నారని ఆరోపిస్తు న్నారు. దీంతో తమ పిల్లలను బడికి పంపాలా వద్దా అని ఆలోచిస్తున్నామని తల్లులు అంటున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పిల్లల పరీక్షల్లో ఫెయిల్ అవడం ఖాయమని తోటి ఉపా ధ్యాయులే చెబుతున్నాయి. వెంటనే ఆ స్కూళ్లకు వెళ్లి విచారణ చేసి బాధ్యు లను బదిలీ చేసి కొత్త వారిని తీసుకోవా లని తల్లిదండ్రులు కోరుతున్నారు.

కలలను కాపాడాల్సిన చేతులే కాటేస్తున్నాయి..?

ప్రభుత్వ బడిలో చదివే పిల్లాడి కలలకు ఖరీదు కట్టలేం. కానీ ఆ కలలను కాపా డాల్సిన చేతులే ఇప్పుడు వేరే దారిలో నడుస్తున్నాయన్న మాట ఇరు జిల్లాలలో బలంగా వినిపిస్తోంది. ఈ పరిస్థితిని ఇలాగే వదిలేస్తే నష్టపోయేది ఏ ఒక్క కుటుంబమో కాదు, ఒక తరం మొత్తం అని తెలుస్తోంది. అందుకే ఇక నైనా పై స్థాయి వారు కళ్లు తెరవాలని, ఎవరి పనిలో వారు ఉంటేనే వ్యవస్థ బతుకుతుందని విద్యావంతులు వాపో తున్నారు. ఈ విషయంలో రాజీ పడితే పేద విద్యార్థులకు అన్యాయం చేసినట్టే అవుతుందని విద్య మేధావులు వాపో తున్నారు.కాబట్టి వెంటనే లోతైన విచా రణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుని, పిల్లలకు న్యాయం చేయా లని విద్య మేధావులు కోరుతున్నారు.

చట్టాలపై బాలికలు చిన్ననాటి నుంచే అవగాహన కలిగి ఉండాలి

బాలికలకు న్యాయమూర్తి దుర్గాభవాని సూచన





భద్రాచలం, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): బాలికలు చిన్ననాటి నుంచే చట్టాలు, తమ హక్కులు, వాటి పరిరక్షణకు ఉన్న న్యాయపరమైన అవకాశాలపై అవగా హన కలిగి ఉండాలని భద్రాచలం న్యాయమూర్తి దుర్గాభవాని సూచించారు. సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, వాటి నుంచి తమను తాము రక్షించుకునే విధంగా చైతన్యం పెంపొం దించుకోవాలని పేర్కొన్నారు.నవంబర్ 14న (శనివారం) నిర్వహించనున్న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భద్రాచలంలోని బీసీ బాలి కల వసతి గృహంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక మానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి దుర్గాభవాని మాట్లాడుతూ బాలికలు తమకు కల్పించిన హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవడంతో పాటు ఎవరైనా ఇబ్బందులకు గురిచేసినా, వేధింపులకు పాల్పడినా భయపడ కుండా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాల్యం నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా నేరాల బారిన పడ కుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని వివరించారు.అలాగే విద్యార్థినులు విద్యతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. బాలల భద్రత, హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉందని పేర్కొన్నారు.

మోసపూరిత వాగ్దానాలకు కాలం చెల్లింది

► రేగా కాంతారావు ,బి ఆర్ ఎస్ పార్టీలోకి పలువురి చేరిక





గుండాల నవంబర్ 13 ప్రజాజ్యోతి కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు కాలం చెల్లిందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు మొదలయ్యాయని అందులో భాగంగానే పలువురు పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెడుతూనే అభివృద్ధిని వేగవంతం చేయాల్సింది పోయి, ప్రతిప క్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుని డైవర్షన్ రాజకీయాలను చేస్తుందని విమ ర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరిం చారు. ఆళ్లగడ్డ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మోహన్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు పార్టీలో చేరాయని వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వా నించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు తెల్లం భాస్కర్, నాయకులు గడ్డం వీరన్న, వట్టం రవి మోకాళ్ళ వీరస్వామి, గడ్డం రమే ష్, తిరుకొల్లూరి రాము, నిట్ట రాములు, పొంబోయిన సుధాకర్, లక్ష్మీనారా యణ, తాటి పాపారావు, లలిత శోభన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

♦ జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 13,(ప్రజా జ్యోతి) కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీ వితబీమా పథకం ప్రారంభానికి జి ల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయా లని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికా రులను ఆదేశించారు , ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ న వంబర్ 19న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ పథకం ప్రారం భం కానున్న నేపథ్యంలో జిల్లాలో కూడా ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వ హించేందుకు అవసరమైన ఏర్పాట్లుచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ పథకం ద్వారా కుటుంబంలో సంపాదించే వ్యక్తి లేదా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు.కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబా లకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవన భద్రతకు అండగా నిలవడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.పథకానికి సంబంధించిన ప్రత్యేక శిబిరాలు నవం బర్ 19వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక శిబిర కేంద్రాన్ని, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వార్డుకు ఒక శిబిర కేంద్రాన్ని గుర్తించాలని సూచించారు. శిబిరాల నిర్వహణకు ప్రభుత్వ, సెమీ ప్రభుత్వ భవనాలు, సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీఓలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో అనువైన శిబిర కేంద్రాలను గుర్తించి, వాటి వివరాలను నవంబర్ 13వ తేదీ ఉదయం లోగా సీపీఓ కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల వివరాలను క్రోడీకరించి హైదరాబాద్‌లోని ఆర్థి క గణాంకాల సంచాలకుల కార్యాలయానికి నిర్ణీత గడువులోగా పంపించనున్న ట్లు పేర్కొ న్నారు.పథకం ప్రారంభానికి ముందుగా సంబంధిత శాఖల అధికారు లు సిబ్బం దికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పథకం ఉద్దేశం, ప్రయోజనాలు, అమలు విధానంపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించి, అర్హులైన కుటుంబాలకు పథకం వివరాలు చేరేలా చర్యలు తీసు కోవాలని, నవంబర్ 19వ తేదీ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ప్రా రంభోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

సర్వోత్తమ రెడ్డి గెలుపే లక్ష్యం

ఇల్లందు, నవంబర్ 13 (ప్రజా జ్యోతి)ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ యండి నయీముద్దీన్ కోరారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతుగా ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు విడు దల కానున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించి, ప్రతి ఓటరుకు చేరవేయాలని కోరారు.ఉద్యోగ నియామకాలు, నిరుద్యోగుల సంక్షేమం, ఉద్యోగుల సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను పట్టభద్రులకు తెలియజేయాల్సిన బాధ్యత ముస్లిం మైనార్టీ సోదరులపై ఉందన్నారు. పార్టీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డికి మద్దతుగా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ ఎన్ని కల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరారు.రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ముస్లిం మైనారిటీ శ్రేణులు కలిసికట్టుగా సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఆజామ్, మైనారిటీ టౌన్ అధ్యక్షుడు జియా అహ్మద్, ఘాజీ, జమీల్, ఆసిఫ్, ఆజామ్, భాష, ఎండి షకిల్, నకీబ్ అక్తర్, నిసర్ అహ్మద్, మహ బూబ్, ఎండి పాషా, తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ అయ్యప్ప దేవాలయంలో కార్తికమాస విశేష పూజలు

- కార్తికమాస పూజల్లో భక్తులు, అయ్యప్ప స్వాములు పాల్గొనాలి
- మండలపూజ, లక్షదీపార్చన, రుద్రహోమం, నిప్పుల్లో నడక తదితర కార్యక్రమాలు



పాల్వంచ, నవంబర్ 13, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్రంలోనే పేరొందిన దేవాలయంగా కీర్తి పొందుతున్న పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో కార్తిక మాసం సందర్భంగా నిర్వహించే విశేష పూజల్లో దీక్షా స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవాలయ అధ్యక్షులు, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. కార్తికమాస ప్రత్యేక పూజలకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం దేవస్థానం కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం పూజారులు మాదవన్ నంబూద్రి, బృందావనం నర్సింహమూర్తి కరపత్రాలకు పూజలు నిర్వహించారు. అనంతరం కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కార్తికమాసంలో అయ్యప్పస్వామి దేవస్థానంలో పలు విశేష పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 17వ తేదీ మంగళవారం మండలపూజ ప్రారంభోత్సవం, ధ్వజారోహణ, 22వ తేదీ ఆదివారం రుద్రహోమం, 24వ తేదీ మంగళవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా లక్షదీపార్చన, 28వ తేదీ శనివారం మండలపూజ మహోత్సవం, బలిపీఠ పూజ, మహాప్రసాద వితరణ, నగర సంకీర్తన, నిప్పుల్లో నడక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డిసెంబర్ 4వ తేదీ ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రత పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్తికమాసంలో నిర్వహించే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అయ్యప్పస్వామి ఆశీస్సులు పొందాలని కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ సభ్యులు కాల్వ భాస్కర్‌రావు, మేదిద సంతోష్‌గౌడ్, కనగాల రాంబాబు, బందెల శ్రీనివాస్, బేతంశెట్టి వెంకట్, పి. నరహరి, మాదిరాజు సంతోష్, గౌతమ్, పవన్, ఫారెస్ట్ ప్రసాద్, కంచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

4.5 లక్షల కొత్త పింఛన్ల మంజూరుపై కాంగ్రెస్ సంబరాలు

పాల్వంచ, నవంబర్ 13, ప్రజాజ్యోతి: రాష్ట్రవ్యాప్తంగా వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, నేత కార్మికులకు 4.5 లక్షల కొత్త పింఛన్ల మంజూరు చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలో సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పాల్వంచ మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ.. సమాజంలోని పేద, బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 4.5 లక్షల కొత్త పింఛన్ల మంజూరు చేయడం అభినందనీయమన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, నేత, గీత కార్మికుల కుటుంబాలకు ఈ పింఛన్లు ఎంతో తోడ్పాటుగా నిలుస్తాయని పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గంగిరెడ్డి భువనసుందర రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాల్వ భాస్కరరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు సాదం రామకృష్ణ, పెంకి శ్రీనివాసరావు, చింతా నాగరాజు, నల్లమల సత్యం, వాసమల్ల సుందరరావు, జొన్నాడ కృష్ణ, కటుకూరి శేఖర్, బిల్లా సుజిత్, లోగాని మురళి, పాపారావు, అర్జున్, జోషి, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు దస్తగిరి, రఫీ, చాంద్ సాబ్, వేమా రాంబాబు, గంగుల నరేందర్ రెడ్డి, జలసూత్రం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



రెండు మావోయిస్టుల డంప్‌లు గుర్తింపు

- 136 బీజీఎల్ షెల్స్, 1,400 అడుగుల కార్డెక్స్ వైర్ స్వాధీనం





చర్ల, నవంబర్ 13(ప్రజా జ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలు నిర్వహించిన సంయుక్త గాలింపు చర్యల్లో రెండు వేర్వేరు ప్రాంతాల్లో మావోయిస్టులు దాచిన డంప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ చర్యల్లో మొత్తం 136 బీజీఎల్ షెల్స్, 1,400 అడుగుల కార్డెక్స్ వైర్‌తో పాటు భారీగా మావోయిస్టు సామగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్రేల్/సింగంపల్లి అటవీ ప్రాంతంలో నిఘా సమాచారం మేరకు డీఆర్‌జీ, 208 కోబ్రా బెటాలియన్, డాగ్ స్క్వాడ్ (కే-9) సంయుక్త బృందం కాసో ఆపరేషన్‌లో భాగంగా గాలింపు చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా డాగ్ స్క్వాడ్ సహాయంతో అనుమానాస్పద ప్రాంతాలను గుర్తించి, మావోయిస్టులు దాచిన డంప్ నుంచి 103 బీజీఎల్ షెల్స్‌తో పాటు ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా గంగాలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎఫ్ఓబీ కుప్పాగూడ సమీపంలోని లేకాంపారా అటవీ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ 199వ బెటాలియన్, 204 కోబ్రా బెటాలియన్, కే-9 వెస్పా డాగ్ స్క్వాడ్ సంయుక్తంగా గాలింపు చర్యలు నిర్వహించాయి. ఈ సందర్భంగా రెండు మావోయిస్టు డంప్‌లను గుర్తించి 33 బీజీఎల్ షెల్స్, 1,400 అడుగుల కార్డెక్స్ వైర్‌తో పాటు ఇతర మావోయిస్టు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు, ఇతర సామగ్రికి సంబంధించి పామేడ్, గంగాలూర్ పోలీస్ స్టేషన్లలో వేర్వేరుగా చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు బీజాపూర్ పోలీసులు వెల్లడించారు.మావోయిస్టుల నిర్మూలనతో పాటు ప్రాంతంలో శాంతిభద్రతలు, అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం సెర్చ్ ఆపరేషన్లు, డీమైనింగ్ చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వస్తువులు లేదా పేలుడు పదార్థాలు కనిపిస్తే వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తాకకుండా సురక్షిత దూరంలో ఉండాలని, వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా భద్రతా శిబిరానికి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కట్టండి

- పోటు రంగారావు



గుండాల నవంబర్ 13 ప్రజాజ్యోతి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టుతూ, ప్రజా సమస్యలపై పోరాడాలని మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి కోర్టు రంగారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొట్టడం జిల్లా కమిటీ గుండాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరు ప్రతిపక్షాల గొంతుకను అణిచివేసే విధంగా వివరిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ హక్కులను కాలరాస్తూ, చివరకు ఎన్నికల కమిషన్ను తన జేబు సంస్థగా ఉపయోగించుకుంటుందని ఆరోపించారు. ఓటర్లను ఓటర్ జాబితాల నుంచి తొలగిస్తూ ప్రజాస్వామ్యహక్కులను కాలరాస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను ప్రజలకు ఇచ్చి ఓట్ల అనంతరం అధికారంలోకి వచ్చి హామీలను గాలికి వదిలి పరిపాలిస్తుందని అన్నారు. ఎలినినో ప్రభావం వల్ల కరువు ఉంటుందని నిపుణులు చెప్పిన మాటను పెడుచేవన పెట్టి నీటి నిల్వను పెట్టకుండా నీటిని వృధాగా సముద్రంలోకి విడిచి పెట్టారని నేడు నీటి ఎద్దడి దుష్య పంటలు వేయొద్దని చెప్పుతూ చేతులు దులుపుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కరువు ఉందని కొన్ని మండలాలలో కరువు ప్రాంతాలుగా ప్రకటించి కరువు నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కరువు మండలాలుగా ప్రకటించి కరువు నివారణ చర్యలను చేపట్టకపోవడం విడ్డూరమన్నారు. రాష్ట్రంలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తూ రైతులను వ్యవసాయ కూలీలను ప్రజలను కాపాడుతూ కరువు నివారణ చర్యలను త్వరితగా చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య, కిచ్చల రంగారావు ముద్ద బిక్షం, నాయిని రాజు, మాచర్ల సత్యం, ఈసం శంకర్, కోరం శాంతయ్య తదితరులు పాల్గొన్నారు



నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిరాశ్రయులకు రగ్గుల పంపిణీ

- చలికాలంలో అభాగ్యులకు అండగా నేతాజీ యువజన సంఘం
- సేవా కార్యక్రమం అభినందనీయం: డాక్టర్ నామ బుచ్చయ్య



పాల్వంచ, నవంబర్ 13, ప్రజాజ్యోతి: నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పాల్వంచ పట్టణంలోని నిరాశ్రయులకు రగ్గులు పంపిణీ చేశారు. పట్టణంలోని పెద్దమ్మతల్లి దేవాలయం, సి కాలనీ గేట్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో నిరాశ్రయులకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.జె.కె. అహ్మద్, సీనియర్ వైద్యులు డాక్టర్ నామ బుచ్చయ్య చేతుల మీదుగా రగ్గులు, పండ్లు, వాటర్ బాటిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నామ బుచ్చయ్య మాట్లాడుతూ.. మానవసేవే మాధవసేవ అనే నినాదంతో నేతాజీ యువజన సంఘం ప్రతి ఏడాది చలికాలంలో అనాథలు, నిరాశ్రయులు, అభాగ్యులు, మతిస్థిమితం లేని వారికి రగ్గులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని నేటి యువత సేవాభావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. తమ పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలు, అభాగ్యులను గుర్తించి వారికి చేతనైన సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు, సమగ్ర అభివృద్ధి వేదిక అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎం.డి. మంజూర్, రిటైర్డ్ సీఐ జారే బిక్షం, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్, పాకాలపాటి కళాపీఠం అధ్యక్షుడు రోశయ్య చౌదరి, న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు షేక్ ఖాసిం, టి.వి.పి.ఎస్. పాల్వంచ మండల అధ్యక్షుడు ఎస్.ఏ. నయీమ్, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దర్ భాష, నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, ఓం ప్రకాష్, ఆసిఫ్, ముగిది శ్రీరామ్, జిల్లేపల్లి స్టాలిన్, ఎం.డి. బాబర్ తదితరులు పాల్గొన్నారు.

పదవి హోదా కోసం కాదు.. పేదల కన్నీళ్లు తుడిచేందుకు!

- అభాగ్యులకు అండగా సర్పంచ్ లావుడ్యా పూర్ణ
- తలసేమియా చిన్నారికి, భర్తను కోల్పోయిన మహిళలకు ఆసరా పింఛన్ల మంజూరు
- ప్రజాప్రతినిధిగా బాధ్యతకు మానవీయ స్పర్శ
- రేగళ్లపెద్దతండాలో సర్పంచ్ సేవలకు ప్రశంసలు
- ప్రతి గడపకూ సంక్షేమమే తన లక్ష్యం సర్పంచ్ పూర్ణ



లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 13 ప్రజాజ్యోతి:

పదవి అంటే అధికారం చెలాయించడం కాదు.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం.. పేదల కన్నీళ్లు తుడవడం.. నిస్సహాయుల జీవితాల్లో భరోసా నింపడం. ప్రజాప్రతినిధిగా తనకు లభించిన బాధ్యతను సేవగా భావిస్తూ రేగళ్లపెద్దతండా సర్పంచ్ లావుడ్యా పూర్ణ ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేయడమే కాకుండా, ఆపన్నులకు అండగా నిలుస్తూ తనలోని మానవీయ కోణాన్ని చాటుకుంటున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లపెద్దతండాలో సర్పంచ్ లావుడ్యా పూర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్ ఇందుకు నిదర్శనంగా నిలిచింది. గ్రామంలోని పేదలు, నిరుపేద కుటుంబాలు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి ఇబ్బందులను స్వయంగా తెలుసుకొని సంక్షేమ పథకాలకోసం దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 17 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించగా, 14 మందికి పింఛన్లు మంజూరయ్యేలా చొరవ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అందరి హృదయాలను కదిలించిన అంశం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న తొమ్మిదేళ్ల చిన్నారి పూసం లిఖితకు ఆసరా పింఛన్ మంజూరు చేయించడం. చిన్న వయసులోనే ప్రాణాంతక వ్యాధితో పోరాడుతున్న ఆ చిన్నారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం ద్వారా సర్పంచ్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే వివాహమైన కొద్ది కాలానికే భర్తను కోల్పోయి 27 ఏళ్ల వయసులోనే జీవిత పోరాటం చేస్తున్న తేజావత్ పావనికి పింఛన్ మంజూరు చేయించి అండగా నిలిచారు. భర్తను కోల్పోయి పేదరికంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అజ్మీరా ద్వాలీకి సైతం పింఛన్ మంజూరు చేయించి ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. ఇలా కష్టాల్లో ఉన్నవారి బాధలను గుర్తించి, వారికి ప్రభుత్వ సాయం అందేలా చొరవ చూపడం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంటున్నారు. సాధారణంగా సంక్షేమ పథకాల కోసం అర్హులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి పరిస్థితి రాకుండా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, అర్హత ఉన్నవారికి పథకాలు అందేలా కృషి చేయడం ద్వారా 'గడప గడపకూ సంక్షేమం' అనే లక్ష్యంతో సర్పంచ్ ముందుకు సాగుతున్నారు. ప్రజాప్రతినిధి అంటే ప్రజలకు అందుబాటులో ఉండి, వారి కష్టసుఖాల్లో భాగస్వామి కావాలనే సందేశాన్ని తన సేవల ద్వారా చాటుతున్నారు. అనంతరం సర్పంచ్ పూర్ణ మాట్లాడుతూ.. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని భరోసా కల్పించారు. ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో నిరుపేదలకు సమస్త స్థానం కల్పిస్తున్నారని అందులో భాగంగానే ఇంద్ర మేలు ఆసరా పింఛన్లు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ వారికి ఆత్మస్థైర్యంతో జీవించేలా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా సునీత, వార్డు సభ్యులు గొగ్గెల సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సీతారాం, భూక్యా సుమన్, నూనావత్ నర్సింగ్, ధరావత్ విష్ణు కుమార్, పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్, పంచాయతీ సిబ్బంది బానోత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై పరదాలు, బ్యానర్లతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

- రిలయన్స్ సూపర్ మార్కెట్ మూలమలుపు వద్ద ఆక్రమణలు తొలగించాలి
- మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించాలి : కాల్వ ప్రకాశరావు

పాల్వంచ, నవంబర్ 13, ప్రజాజ్యోతి: పాల్వంచ పట్టణంలోని ప్రధాన రహదారులపై పరదాలు, బ్యానర్లు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని అఖిల భారత ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం పాల్వంచ అధ్యక్షులు కాల్వ ప్రకాశరావు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అంబేద్కర్ సెంటర్ నుంచి రిలయన్స్ సూపర్ మార్కెట్ మూలమలుపు మీదుగా ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే రహదారిపై ఆక్రమణలు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రధాన కూడలిలో రహదారికి ఇరువైపులా పరదాలు, బ్యానర్లు ఏర్పాటు చేయడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మూలమలుపు వద్ద పరదాలు, బ్యానర్ల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్ల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించే విధంగా రహదారులను ఆక్రమించడం సమంజసం కాదని, మున్సిపల్ నిబంధనలకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కాల్వ ప్రకాశరావు కోరారు. మున్సిపల్ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించాలని, రహదారిపై ఏర్పాటు చేసిన పరదాలు, బ్యానర్లను తొలగించడంతో పాటు రిలయన్స్ సూపర్ మార్కెట్ మూలమలుపు వద్ద ఉన్న ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులపై చర్యలు తీసుకోవాలి

- అప్పుల బాధతో భాస్కర్ ఆత్మహత్య
- బాధిత కుటుంబానికి ప్రభుత్వ సాయం అందించాలి
- ప్రైవేట్ ఫైనాన్సర్ల వేధింపులపై సమగ్ర విచారణ జరపాలి

పాల్వంచ, నవంబర్ 13, ప్రజాజ్యోతి: పాల్వంచ పట్టణంలోని శ్రీనివాస్ కాలనీకి చెందిన వీరాపురం భాస్కర్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఘటనపై తెలుగుదేశం పార్టీ నాయకులు కసగాల అనంత రాములు, పాల్వంచ డిప్యూటీ మేయర్ లలిత కుమారి, పాల్వంచ సీపీఐ పట్టణ అధ్యక్షులు, కార్పొరేటర్ అడుసుమల్లి సాయిబాబా తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు, వడ్డీ వ్యాపారుల వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్ కాలనీకి చెందిన వీరాపురం భాస్కర్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధతో గురువారం మధ్యాహ్నం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసి వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడు చేతివృత్తిపై ఆధారపడి జీవించేవాడని, ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రైవేట్ ఫైనాన్స్ దారుల వేధింపులు, అధిక వడ్డీ భారం కారణంగా భాస్కర్ ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, మృతుడి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాలని, ప్రైవేట్ ఫైనాన్స్ దారుల వేధింపులు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. చేతివృత్తిపై ఆధారపడిన నిరుపేద కుటుంబం ఆర్థిక సమస్యలతో ఇలా విషాదంలో మునిగిపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో కలిసి పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న భాస్కర్ మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. భాస్కర్ భార్యాపిల్లలు దిక్కులేని పరిస్థితుల్లో మిగిలిపోకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందించాలని, కుటుంబానికి తగిన న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. వీరాపురం భాస్కర్ మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



వెంగళరావు కాలనీలో మిషన్ భగీరథ నీరు వృధా

- రోజుల తరబడి రోడ్లపైకి ప్రవహిస్తున్న తాగునీరు
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆవేదన
- లీకేజీలను తక్షణమే అరికట్టి నీటి వృధాను నివారించాలి



పాల్వంచ, నవంబర్ 13, ప్రజాజ్యోతి: పాల్వంచ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు కాలనీ, పరిసర ప్రాంతాల్లో మిషన్ భగీరథ తాగునీరు రోజుల తరబడి రోడ్లపై ప్రవహిస్తూ వృధా అవుతోంది. పైపులైన్ లీకేజీలు, వాల్వ్ సమస్యలు లేదా నల్లాలు తెరిచి ఉండటం వంటి కారణాలతో శుద్ధి చేసిన తాగునీరు వృధాగా డ్రైనేజీల్లో కలిసిపోతుండటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకంలోని తాగునీరు ఇలా వృధా కావడం బాధాకరమని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకవైపు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు సరఫరా అవుతున్న నీరు రోడ్లపైకి చేరి వృధా కావడం అధికారుల పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తోందని విమర్శిస్తున్నారు. నీటి వృధా కారణంగా కాలనీలోని చివరి ప్రాంతాలకు తాగునీరు సక్రమంగా అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో గుంతలు ఏర్పడి వాహనదారులు, పాదచారులకు రాకపోకల్లో ఆటంకం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు తక్షణమే స్పందించాలి.... మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ సిబ్బంది వెంటనే వెంగళరావు కాలనీ పరిసర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి లీకేజీలను గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు. పాడైన పైపులైన్లు, వాల్వ్‌లను మరమ్మతు చేసి తాగునీటి వృధాను అరికట్టాలని, కాలనీలోని అన్ని ప్రాంతాలకు సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజాధనంతో ఏర్పాటు చేసిన తాగునీటి పథకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రతి నీటి బొట్టును సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

4.50 లక్షల మందికి కొత్త పింఛన్ల మంజూరు చారిత్రాత్మకం

పాల్వంచ, నవంబర్ 13, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 4.50 లక్షల మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లు మంజూరు చేయడం చారిత్రాత్మకమని డీసీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలం జగన్నాథపురంలోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించిన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి పాల్వంచ మండల పరిధిలోని 468 మంది, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 919 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా కొత్త పింఛన్ల మంజూరు హామీని అమలు చేయడం ద్వారా ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుందని పేర్కొన్నారు. దేశంలో ఒకేసారి 4.50 లక్షల మందికి చేయూత పింఛన్లు మంజూరు చేయడం, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం చారిత్రాత్మకమని అన్నారు. పింఛన్ మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ఈ నెల 19వ తేదీన పింఛన్ నగదు జమ అవుతుందని తెలిపారు. ప్రజలకు ఆర్థిక చేయూత అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతతో ఉండాలని కొత్వాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, సర్పంచులు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





పాల్వంచ, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల్వంచలోని ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. చెన్నారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల నిర్వహణ బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల స్థానంలో విద్యార్థినులు బాధ్యతలు స్వీకరించి తోటి విద్యార్థులకు, చిన్న తరగతుల విద్యార్థినులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హెచ్‌డబ్ల్యూఓ, అటెండర్, ఇతర సిబ్బంది పాత్రలను సైతం విద్యార్థినులే నిర్వహిస్తూ పాఠశాల పరిపాలన విధానాన్ని ప్రత్యక్షంగా అనుభవించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. చెన్నారావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో బాధ్యతాయుత ప్రవర్తన, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల కష్టాన్ని అర్థం చేసుకునేలా చేయడమే స్వయం పరిపాలన దినోత్సవం ముఖ్య ఉద్దేశమన్నారు. పాఠశాల నిర్వహణలో వివిధ బాధ్యతలను స్వయంగా చేపట్టడం ద్వారా విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.నవంబర్ 14బాలల దినోత్సవాన్నిపురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ అవేర్‌నెస్ రూప బృందం పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ విలువైన సందేశాన్ని అందించింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.కిషన్, కె.సురేష్, వి.రఘు, బి.అనూష, ఎం.గంగా, పి.ఆదిలక్ష్మి, ఐ.సరస్వతి, హెచ్‌డబ్ల్యూఓ ఏ.కళ్యాణి, ఇ.జ్యోతి, పి.కళావతి తదితరులు పాల్గొన్నారు.

పేదల రేషన్ బియ్యం పక్కదారి.. 50 కిలోలు పట్టివేత

కిలో రూ.20 చొప్పున విక్రయిస్తూ తరలింపు
రేషన్ దుకాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

పాల్వంచ, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో వెలుగులోకి వచ్చింది. పేదల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో విక్రయిస్తూ తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టి 50కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.పాల్వంచ వర్తక సంఘం భవనం పక్కన ఉన్న రేషన్ దుకాణం నంబర్ 3016026 నుంచి కిలో రూ.20 చొప్పున విక్రయిస్తూ 50 కిలోల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిసింది. పేదలకు చెందాల్సిన బియ్యం అక్రమంగా విక్రయిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. పేదల రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దుకాణంపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమాలు నిర్ధారణ అయితే రేషన్ దుకాణం లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా విక్రయాలకు గురవుతున్న ఘటనలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన లబ్ధిదారులకు బియ్యం అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



36వ డివిజన్‌లో ఎన్నికల హామీ అమలు

- సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శ్రీకారం
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్



పాల్వంచ, నవంబర్ 13, ప్రజాజ్యోతి: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్ గట్టాయిగూడెంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. బ్రాహ్మణ కళ్యాణ మండపం వెనుకవైపు చేపట్టనున్న ఈ నిర్మాణ పనులకు నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. నగర మేయర్ మూడ్ గణేష్, 36వ డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు కార్యక్రమంలో పాల్గొన్నారు.గతంలో వర్షాకాలంలో ఈ ప్రాంతంలోని రహదారి పైవర్షపు నీరునిలిచిపోవడంతో స్థానిక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను కార్పొరేషన్ ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలు కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు దృష్టికి తీసుకెళ్లగా,సీసీరోడ్డునిర్మాణంచేపట్టి సమస్యను పరిష్కరిస్తామని ఆమె హామీఇచ్చారు.ఇచ్చినమాటప్రకారం రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు కోసం కృషి చేసి, ప్రస్తుతం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ హైకోర్టు లీగల్ సెల్ వైస్ చైర్మన్ డాక్టర్ పైడిపల్లి చైతన్య, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, సీపీఐ నాయకులు వీసంశెట్టి పూర్ణ, చంద్ర బుద్ధ బాబు, గుర్రం వెంకట రత్నం, చంద్ర వీరయ్య, యువజన నాయకులు పట్టా వీర కుమార్, బండి రఘు, తాళ్లూరి శ్రీను, ముళ్లపాటి శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- సీతారామ ప్రాజెక్టుతో జిల్లా రైతాంగానికి తీవ్ర అన్యాయం
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ

పాల్వంచ, నవంబర్ 13, ప్రజాజ్యోతి:నవంబర్ 15, 16, 17, 18 తేదీల్లో నల్లగొండ పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణరైతాంగానికిపిలుపునిచ్చారు.శుక్రవారం పాల్వంచప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహాసభలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి 6 వేల మంది రైతులను తరలించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, వర్లీ ఆదివాసీ పోరాటం, ఉన్నప్రాయలాల్ పోరాటం, తెభాగా ఉద్యమం వంటి అనేక రైతాంగ,వర్గ పోరాటాల్లో అఖిల భారత కిసాన్ సభ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.కార్పొరేట్ వ్యవసాయ విధానాలను తిప్పికొట్టి రైతాంగ హక్కులను కాపాడేందుకు భవిష్యత్ పోరాటాలకు 36వ జాతీయ మహాసభలు వేదికగా నిలుస్తాయని తెలిపారు. నవంబర్ 15న నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా రైతాంగానికి పిలుపునిచ్చారు.



›» సీతారామ ప్రాజెక్టుతో జిల్లా రైతాంగానికి అన్యాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తున్నామని అన్నవరపు సత్యనారాయణ తెలిపారు. జిల్లాలో ప్రాజెక్టు ఉన్నప్పటికీ స్థానిక రైతాంగానికి సాగునీరు అందించడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి ప్రాంతానికి నీటిని తరలించే విషయంలో చొరవ చూపుతున్నప్పటికీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాత్రం నిధులు కేటాయించకుండా, కాలువల నిర్మాణాన్ని పూర్తి చేయకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారని విమర్శించారు.ఈ అంశాన్నిరాష్ట్రమహాసభల్లో చర్చించి జిల్లారైతాంగానికిన్యాయం జరిగేలా పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ, రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు కున్సోత్ ధర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ కోబల్, రైతు సంఘం పాల్వంచ మండల కార్యదర్శి దాసరి వీరయ్య (శంకరన్న) తదితరులు పాల్గొన్నారు.

మావో ప్రభావం నుంచి అభివృద్ధి వైపు భద్రాద్రి..!

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజలకు, ప్రభుత్వ ఆస్తులకు తీవ్ర నష్టం కలిగించారని అధికారులు వివరించారు.వారి హింసాత్మక ఘటనల్లో 868 మంది సామాన్యపౌరులు, 331 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. రహదారులు, వంతెనలు ధ్వంసం కావడంతో మారుమూల గ్రామాల ప్రజలు రవాణా, వైద్య, విద్యా సదుపాయాలకు దూరమై ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. 2014 నుంచి 2026 వరకు జిల్లాలో 829 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా, 27 ఎక్స్ ఛేంజ్ ఆఫ్ ఫైర్ ఘటనల్లో 57 మంది మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. అదే కాలంలో 918 మంది మావోయిస్టులు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారని చెప్పారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వ పునరావాస విధానంలో భాగంగా వ్యవసాయ భూమి, ఇంటి స్థలం, ఆర్థిక సహాయం, ఆయుధాలతో లొంగిపోయిన వారికి అదనపు ప్రోత్సాహకం అందిస్తున్నామని తెలిపారు. సదస్సుకు హాజరైన మాజీ మావోయిస్టులు తమకు లభించిన పునరావాస సదుపాయాల గురించి వివరించారు. హింసను వీడి వచ్చాక తమ జీవితాల్లో వచ్చిన మార్పులు, ప్రభుత్వ సహకారంతో పొందుతున్న ప్రయోజనాలను మీడియాతో పంచుకున్నారు. పునరావాసం తమకు కొత్త జీవితాన్ని ఇచ్చిందని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు, బీటీ రోడ్లు, బోర్ వెల్స్, వైద్య శిబిరాలు, విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, క్రీడా సామగ్రి పంపిణీ, యువతకు ఉపాధి, స్వయం ఉపాధి కార్యక్రమాలు, వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. క్రీడా పోటీలు, కమ్యూనిటీ అవుట్ రీచ్ ద్వారా యువతను సానుకూల దిశలో ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

శాంతి విద్యానికేతన్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

- నృత్యాలు, ఆటపాటలతో సందడి చేసిన చిన్నారులు

ఆళ్ళపల్లి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):ఆళ్ళపల్లి మండల కేంద్రంలోని శాంతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సిస్టర్ జీవానంద అధ్యక్షతన బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థుల నృత్యాలు, పాటలు, స్కిట్లు, ఫ్యాన్సీ డ్రెస్సులు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ సిద్దెల జేసుప్రసాద్, సర్పంచ్ వాసం సుష్మిత, ఉపసర్పంచ్ సయ్యద్ ఆరిఫ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ..నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.పాఠశాల హెచ్ ఎంసిస్టర్ జీవానంద మాట్లాడుతూ..బాలల పట్ల నెహ్రూకు ఉన్నప్రేమను గుర్తు చేస్తూ, విద్యార్థులు నైతిక విలువలు, సంస్కారం, క్రమశిక్షణ అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఫాదర్ సిద్దెల జేసుప్రసాద్, సర్పంచ్ సుష్మిత, వాసం శ్రీకాంత్, సయ్యద్ ఆరిఫ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సుపీరియర్ సిస్టర్ ప్రశాంత, సిస్టర్స్ దామరిస్, సాత్విక, ఉపాధ్యాయులు షమీమా, జ్యోతి, స్వాతి, శిరోమణి, జ్యోతిర్మయి, యానిమేటర్ పరమ ప్రభాకర్, ఆయా లక్ష్మి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

